“అతనిని శపించకండి, అల్లాహ్ సాక్షిగా! నాకు తెలిసినంత వరకు, నిశ్చయంగా అతను అల్లాహ్'ను మరియు ఆయన సందేశహరుడిని ప్రేమిస్తాడు”

ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అబ్దుల్లాహ్ అనే పేరు గల ఒక వ్యక్తి ఉండేవారు. ఆయనకు ‘హిమార్’ (గాడిద) అనే ముద్దుపేరు ఉండేది. ఆయన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నవ్వించేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మద్యం సేవించినందుకు (గతంలో) కొరడా దెబ్బల శిక్ష విధించారు. ఒకరోజు అతను (మళ్ళీ అదే నేరానికి) తీసుకురాబడగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు అతనికి కొరడా దెబ్బలు వేయబడ్డాయి. అప్పుడు అక్కడున్న వారిలో ఒక వ్యక్తి ఇలా అన్నాడు: “ఓ అల్లాహ్! ఇతనిని శపించు. ఇతను ఎన్నిసార్లు (ఈ నేరానికి) తీసుకురాబడ్డాడు?”. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అతనిని శపించకండి, అల్లాహ్ సాక్షిగా! నాకు తెలిసినంత వరకు, నిశ్చయంగా అతను అల్లాహ్'ను మరియు ఆయన సందేశహరుడిని ప్రేమిస్తాడు”.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అబ్దుల్లాహ్ అనే వ్యక్తి ఉండేవారు, అతడి మారుపేరు హిమార్. అతడు తన మాటలతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నవ్వించేవారు. మద్యం సేవించినందుకుగాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి కొరడా దెబ్బలు వేయించారు. మరలా ఒకరోజు అతను మద్యం సేవించి ఉండగా అతన్ని తీసుకువచ్చారు, అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు మరలా అతనికి కొరడా దెబ్బలు వేయబడ్డాయి. అక్కడ హాజరైన వారిలో ఒకరు అతనిని, 'అల్లాహ్ ఇతనిని శపించుగాక! మద్యం సేవించి ఎన్నిసార్లు ఇక్కడికి తీసుకురాబడ్డాడు?!' అని శపించగా, ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్, 'అతనిని శపించకండి. అల్లాహ్ సాక్షిగా! నాకు తెలిసినంత వరకు అతను అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను ప్రేమిస్తున్నాడు' అని బోధించారు.

https://sunnah.global/hadeeth/te/show/66214